# కన్నకొడుకు అల్లరి చేయకపోతే ఆ తండ్రి ఎందుకలా అల్లాడిపోతున్నాడు?

## శ్రీరంగం కథ

# రివర్స్ గేర్

సికిందరాబాద్‌లో బిజీగా ఉన్న ఒక వీధి—

ఆ వీధిలో అతి బిజీ అయిన ట్రాన్స్‌పోర్టు కంపెనీ—

ఆ కంపెనీకి ప్రక్కనే చిన్న కాంపౌండు ఉన్న ఇల్లు.

అందులో ఉండేదీ ఓ జంట. ఒక చిచింద్రీ.

అతని పేరు – శ్రీకాంత్ – ఆమె పేరు – శిరీష.

వాళ్ళ ఇద్దరి రక్తాలు కలిసిపోగ – దేహం – సతీష్.

రాత్రి పది గంటలు.

ఎండాకాలం ప్రథమ పాదం.

హంసతూలిక తల్పంకాదు

డన్‌లప్ డబుల్ బెడ్‌కాట్.

గాఢనిద్రలో

ముట్టుకుంటే కందిపోతూంది అన్నట్టు – శిల్పాన్ని అపురూపంగా పొదివి పట్టుకున్నాడు శ్రీకాంత్.

ఆ చిన్న రూపంలో ఒక కదలిక—

శ్రీకాంత్ గుండెలోతులలో నిక్షిప్తంగా ఉన్న ఒక జ్ఞాపకాన్ని మేల్కొలిపింది.

* * *

అన్నిటికంటే ఆహ్లాదమైనది. కొత్త సంవత్సరం – శిరీష అందరికంటే ముందు ఎవ్వరూ నిదురమేల్కొనకుండా లేచింది. వీధి తలుపులు దగ్గరగా వేసింది. కాంపౌండులో లైటువేసి ముగ్గులు పెడుతూంది.

ఎంతో కష్టపడి తన నిపుణత అంతా ప్రదర్శించి అతను నిదుర లేవగానే



ఆశ్చర్యంలో ముంచి ఎత్తాలన్న ఆలోచన.

సూర్యుడు రావడానికి ఇక అరగంట ఉంది. చీకటి తెరలు సంపూర్ణంగా తెగలేదు.

ఒక్కసారి దీపం వెలుగులో తన ప్రావీణ్యాన్ని చూసుకుని మురిసిపోయి లోనికి వచ్చి లైటు ఆర్పింది.

వెంటనే తలుపు వేద్దాం అనుకుంటూనే

అర్థంయిగా బాత్‌రూంలోకి వెళ్ళవలసి వస్తే తలుపు దగ్గరగా వేసి టాయ్‌లెట్‌లోకి వెళ్ళింది.

అయిదు నిముషాల తర్వాత బయటికి వచ్చి తలుపు వేసింది.

బెడ్‌రూంలోకి వెళ్ళి పడుకుంది. తను పడుకుంది కాని నిదుర రావటం లేదు. కనురెప్పలు ఘూర్ణుకుంది. పది నిముషాల తర్వాత మీద చేయి—

"విష్ యూ హేపీ న్యూ ఇయర్" భర్తగొంతుక.

ప్రక్కకి తిరిగి అతని ముఖంలోకి చూస్తూ — "విష్ యూ సేమ్" అంది. ఆమె కంఠంలో ఆరాటం — అతనికి ఎంత త్వరగా చెప్పాలా అని కాని అనుకుంటూంది. తను ఆగాలి. అతనే చూడాలి. సర్‌ప్రైజ్ అయి మెచ్చుకోవాలి.

కాని అతను బెడ్‌ని అంటిపెట్టుకునే ఉన్నాడు.

లేవటం లేదు.

తనే అతన్ని లేవగొట్టాలి. "ఏమండీ! లేవండి" అంది.

"ఎందుకు?"

కొత్త సం.రోజు సూర్యోదయం చూస్తే ఎంతోమంచిది అంటారు.

ఎవరు అన్నారు అలా.

రోజులా ఈ రోజూ వితండవాదం చేయకుండా — చెప్పినట్టు వినరూ.

ఆమె ముఖంలోకి చూసేడు.

సరే అన్నాడు.

అయితే లేవండి. అతను బయటికి వెళ్ళగానే శిరీష్ బెడ్ మీద కళ్ళు మూసుకుని కలలుకంటూంది. అతను తప్పకుండా తలుపు తీయగానే తనువేసిన ముగ్గుచూస్తాడు. బొమ్మలా అలాగే నిలబడి ఉండిపోతాడు. తర్వాత దానికి కారణం తను అని తెలుసుకుంటాడు. గబగబ బెడ్‌రూంలోకి పరిగెత్తుకుంటూ వస్తాడు. ముగ్దలా కళ్ళు మూసుకుని బెడ్ మీద పడుకున్న తనకు న్యూ యియర్ ప్రెజెంటు — సంవత్సరం అంతాజ్ఞప్తికి ఉండేలా ఇస్తాడు.

తను... ఆలోచనల ... పరంపర.ఊహల వారవడి.

"శిరీషా!" చాలా కరుకుగా వినబడింది.

అభిమానం, మృదుత్వం — ఆప్యాయత, అనురాగం — వీటితో మేళవించిన కంఠస్వరం తను ఊహించింది. కాని ఇలాంటి గావుకేక కాదు.

ఏం అయిందని ఈ మనిషి — కొత్త సంవత్సరం ప్రొద్దున్నే ఇలా అరుస్తున్నాడు.

తిరిగి 'శిరీషా!' అన్న పిలుపు ఇంకా గట్టిగా.

బెడ్ మీదనించి లేచింది.

"ఏంటండీ!" అంటూ హృదయం మూలుగుతూంటే బయటకి వచ్చింది.

"ఇదంతా ఏమిటి?" దండిస్తూన్నట్టు క్రింద చూపిస్తూ అడిగేడు.

"ఏది?"

"అదే" ఇది. అంటూ తను ముగ్గువేసిన స్థలం చూపించేడు.

"ముగ్గు" అంది గుమ్మం అవతలనించే ఇతనికి ఎందుకు వినిపించలేదు అని అనుకుంటూ—

"ముగ్గా బుగ్గా? నిద్రకళ్ళతో అన్నీ

కలగాపులగం చేసి ఇక్కడ నొంపి అదే ముగ్గు అని అనుకుంటున్నావు'' అన్నాడు.

తను క్రిందకు చూసింది. సంతోషవు మత్తు దిగిపోయింది.

తను పెట్టిన ముగ్గు అంతా సుభ్రంగా ఎవరో అలికేసేరు.

''ఎవరి పని ఇది? ఎవరో బుద్ధిహీనుడు చేసిన పని ఇది.'' శిరీషకు ఏడుపు వచ్చింది. కళ్ళ వెంబడి నీళ్ళు రాకపోయినా చూపు మాత్రం అలికివేసినట్టు అయింది దుఃఖంతో.

''ఎవరు ఈ పనిచేసేరు?'' అతన్ని అడుగలేదు. తన్నుతానే ప్రశ్నించుకుంది.

''నిదుర మత్తులో నీవే చేసి ఉంటావు. లేకపోతే ఎవరు చేస్తారు ఇలాంటి పని.''

కొత్త సంవత్సరం ఎంతో అద్భుతంగా మొదలు అవుతుంది అనుకుంది. కాని ఇలా ఏడుపుతో అనుకోలేదు.

''నేను నిజంగానే పెట్టేనండీ. మన బాబుమీదొట్టు.''

తను నమ్మకపోతే కన్నీటితో పాటు తనూ కరిగి ఎక్కడ నీరు అయిపోతుందో అన్నట్టు ఉండే శిరీషను చూస్తూ ''పోన్లే. కొత్త సంవత్సరంలో ఎవరు ఈ పని చేసినా వాళ్ళను క్షమించేద్దాంలే'' అన్నాడు. ప్రొద్దున్నే ఎవర్నీ అనేందుకు ఇష్టపడక.

శిరీష్‌కి ఉక్రోషం వచ్చింది.

ఇక అక్కడ ఉండలేకపోయింది.

కాళ్ళు నిస్సత్తువ అనిపిస్తూంటే లోనికి పరిగెత్తింది. పక్కమీద పడుకుందామని బెడ్ మీద పడుకుని కళ్ళు మూసుకుంది.

... ... లలిత సుకుమార కరాలు.

సున్నితత్వాన్ని రంగరించుకున్న హస్తాలు.

ఆ చేతులు ఎవరివో తెలుసు.

బాధను ఊరడించే ఆ చేతులు.

''శిరీషా'' కళ్ళువిప్పి చూసింది. ఎదురుగా భర్త. ఛీ.ఛీ. తెల్లటి దుప్పటి అంతా ఈ రంగేమిటిరా? నీ ముఖానికీ, జాకెట్టుకూ, చీరకూ కూడా పూసేసేడు.



కళ్ళు విప్పింది. ఎరుపు, తెలుపు, పసుపు — అనేక వన్నెలతో ఆ చిన్నారి చేతులు.

"వోరేయ్! ఈ రంగు..." తల కొట్టుకుని "దొంగ దొరికేడు అండి" అంది.

"ఏమిటి?" అన్నాడు అమాయకంగా తను.

"అదేనండి. మన ముగ్గును..." అంటూ ఒక్క ఉదుటనే లేచి వాడిని ఎత్తుకుని ఉక్కిరి బిక్కిరి అయేలా ముద్దులతో నింపివేసింది.

తనకు కూడా ఏదో సంతోషం.

ఏదో హాయి.

కొత్త సంవత్సరం. కొత్త అనుభూతులతో కాదు అనుభూతుల మాతన సంవత్సరంలో ప్రవేశించింది.

కాని ఒక్క క్రొత్త సంవత్సరమేగా.

వీరిలో ఉండే ప్రతీ నిముషంలో చైతన్యం ఉంది.

తీపి గుర్తులు ఉన్నాయి.

జ్ఞాపకాలు ఉన్నాయి.

నిదురపోతూన్న సతీష్ ఇటునించి అటు కదిలేడు.

దీపపు వెలుగులో — పాలబుగ్గల లాంటి చెక్కిళ్ళు.

అమాయకత్వం మూర్తీభవించిన ఆకర్షణ.

వొంగి ఫాలభాగంపైన డియర్ మైడియర్ అంటూ ముద్దు పెట్టుకున్నాడు.

స్పర్శ తగిలితే చాలు మెడచుట్టూ చేతులు వేయడం సతీష్ అలవాటు. నిదలోనే గట్టిగా మెడచుట్టూ చేతులు వేసేడు. ఆ చిన్ని హస్తాల బంధనలో చిక్కుకుపోయాడు

"ఏంటండీ నిదురలోనే కొడుకుతో ఊసులాడుతున్నారు" అంది గదిలోకి వచ్చిన శిరీష. జవాబు చెప్పలేదు. చిరునవ్వు నవ్వేడు.

మెడ చుట్టూ ఉన్న చేతుల్ని తీసేసి వాడిని మెల్లగా జోకొట్టి — "వీడి అల్లరి కొద్దిగా తగ్గింది కదూ."

"కొద్దిగా ఏం బాగా తగ్గింది ఈ రోజు దాకా రేపట్నుంచి మళ్ళీ మొదలు అవుతుంది."

"అయితే ఇక ఇద్దరికీ ఉందన్నమాట. సరుగు."

"ఇవాళ మంచి మీరు హార్లిక్సు తాగాలి రెండు పూటలా. రేపు పొద్దున్నే బలం టానిక్కులు రాయించుకోండి. లేకపోతే — తొమ్మిది నెలలనించి అలవాటు తప్పిన దేహం ఆ ధాటికి సిక్కు అయిపోతారు.

ఆ మాటలలో తన శరీరంలో విద్యుత్తు ప్రవహించింది. వీడిని పట్టడం.

అది సాధ్యం అయే పనికాదు తమ ఇద్దరికీ.

వొళ్ళంతా పచ్చిపుండు అయిపోతుంది వీడ్ని కంట్రోలులో పెట్టాలంటే, అమాయకంగా బుద్ధిమంతుడులా కనిపిస్తూనే వీడు కళ్ళు తెరిస్తే చాలు మొదలు అవుతుంది తమపాట్లు.

గతం జ్ఞాపకం వచ్చింది.

* * *

లారీ వెనకాల నిలబడి రైట్ రైట్ అంటున్నాడు. ఇనప మువ్వలు బైటకు

పొదుచుకుంటూ వస్తూన్న లారీ రివర్స్‌లో నడుస్తూంది.

రోడ్డు మీద సైకిల్ మీద వచ్చి వెడుతుండే వాళ్ళు శిలల్లా అప్రతిభులై నిలబడిపోయేరు.

ఇంకా 'రైట్ రైట్' అన్న శబ్దం వెనకనుంచి వస్తూనే ఉంది.

లారీ డ్రైవరు నోటిలో సిగరెట్ స్టయిల్‌గా వెలుగుతూంది. రెండు చేతులతో స్టీరింగ్ పట్టుకుని పెదాలతోనే సిగిరెట్టు పీలుస్తున్నాడు.

ఇంతలో ఎవరో స్టాప్ అని కేక వేసారు. అతను బ్రేక్ వేయబోయేడు. 'తిరిగి రైట్' అన్న శబ్దం.

బ్రేక్ మీద నించీ కాలు తీసివేసాడు లారీ డ్రైవరు.

మెల్లగా వెనక్కి వెళుతూంది లారీ.

పది కంఠాలు ఒక్కసారిగా "స్టాప్!" అని అరిచేయి.

ఆపబోయేడు. తిరిగి రైట్ అన్న కంఠస్వరం.

ఒక్కసారి బలంగా బ్రేక్ వేసి — ఆ తలుపు అద్దంలోంచి బయటికి చూసి ఏమైంది? అని అనబోయి లారీ వెనక గుంపులా ఉన్న జనాన్ని చూసి నోటమాట రాక లారీ ఇగ్నేషన్ ఆపి తలుపు తీసుకుని క్రిందకు దిగబోయేడు.

తిరిగి రైట్ అన్న శబ్దం.

లారీ మెట్ల మీదనించి క్రిందకు దిగి "ఏమైంది?" అన్నాడు.

"నీకు బుద్ధి ఉండక్కర్లా. చిన్నపిల్లవాడు వెనక నిలబడి ఉంటే రివర్స్‌లో తీసుకువస్తున్నావు.

భయం వేసింది అతనికి. నోటిలోని సిగిరెట్ పారవేసి లారీ వెనక్కి వచ్చేడు. క్రొత్త చొక్కా, కొత్త లాగుతో మూడేళ్ళ కుర్రవాడు ఇంకా "రైట్! రైట్! అంటున్నాడు."

అప్పటి దాకా ఎక్కడ ఉన్నాడో క్లీనరు పరిగెత్తుకుంటూ వచ్చి జనాన్ని చూసి కొత్త భయంతో "ఏం అయింది గురూ!" అన్నాడు.

"ఎక్కడికి పోయివావురా ఇంతసేపూ!" అన్నాడు.

## వల్లకాదు



"ఇకమంచి రోజా [illegible] హోటల్ భోజనం చేద్దాం కామేశ్వరి" దీనంగా [illegible]డు మధుమాధవం.

"అదేం ఆలోచన. పాడు ఆలోచనా అవి. నేనిక వంట చేయటానికి పనికిరావనుకుంటున్నారా?" విష్టారంగా అడిగింది.

"అది కాదు కామూ. వంట సామాన్లు తోమటం ఇక నావల్ల కావటం లేదు" చేతులు నొక్కుకుంటూ అన్నాడు.

—సిరిపిల్లా రశీద్ శిక్షక్ (జంగంపల్లి)

"మూత్రం పోసివద్దామని గురూ పక్కనే వెళ్ళేము చెత్తకుండీ చూపిస్తూ—

పోయేముందు చెప్పిపోవురా బద్మాష్. బండి స్టార్టు చేస్తున్నానని చెబితే నీవు వెనక్కి వెళ్ళిపోయావు. "రైట్" అనిపిస్తే నీవే అనుకున్నాను."

"ఎంతసేపు గురూ ఒక్కనిముషం అనిపోయేను."

ఇదేం పట్టనట్టు ఇంకా వాడు రైట్ అని అంటూనేఉన్నాడు.

"యాక్సిడెంట్ అయివుంటే— నన్ను చంపేసి ఉండేవారు కదా వీళ్ళంతా" అంటూ నాలుగు వాడ్ని తిట్టి – "రైట్ అంటూన్న వాడి దగ్గరకు వచ్చి.

"హారేయ్! ఏంటిరా ఇది" అన్నాడు.

వీటికేమీ బెదరని వాడులా వాడు ఇంకా రైట్ అని అంటూనే ఉన్నాడు.

తన మోకాలు కంటె తక్కువ ఎత్తులో ఉన్నవాడ్ని ఎత్తుకుని "నాన్నా తప్పురా అలాంటి మాటలు అనకురా. కూపేకలు తెగిపోతాయి."

తనని బంధించడం ఇష్టంలేనివాడు శోకాలతో ఏడుస్తూ, గింజుకుంటున్నాడు.

లారీ డ్రైవర్ చేతుల్లో.

"పద మీ ఇంటికి" అన్నాడు.

చేతుల్లో కుర్రవాడు జారిపోయినట్టు దిగి ఇంట్లోకి పరిగెత్తేడు.

వాడి వెనకాలే వచ్చేడు లారీ డ్రైవరు.

వాడు ఇంట్లోకి వెళ్ళగానే "అమ్మగారూ!" అంటూ కేకవేసేడు.

"ఏంటి" అంటూ వచ్చింది శిరీష.

కొత్త చొక్కా లాగూ వేసుకున్న కుర్రాడు మీ బాబేనా.

అవును.

"ఎంతపని చేసేడమ్మా" అంటూ జరిగినదంతా వివరించి 'అమ్మా ప్రక్కనే ట్రాన్స్‌పోర్టు ఉంది. మీరు మీ బాబుని ఎలా చూసుకుంటారో, కొంచెం కట్టుబాట్లలో పెట్టండి" అన్నాడు.

"హారేయ్ సతీషూ!" అంటూ కేకవేసింది తల్లి.

పరిగెత్తుకుంటూ లోపలినించి అరటి పండు తింటూ బయటకి వచ్చేడు.

వాడ్ని ఎత్తుకుని "ఏంటిరా నువ్వు చేసిన పని" అంది.

"లారీ అమ్మా. రైట్ అన్నాను వెనక్కి వచ్చింది."

"అలా అనకురా"

అలా అనకపోతే ఎలా వెనక్కి వస్తుంది.

"ఇక వీడితో మాట్లాడి ప్రయోజనం లేదు" అని "నా జాగ్రత్తలో నేను ఉంటాను. మీరు లారీ రివర్సు తీసుకున్నప్పుడు రైట్ అనేవాడు విధిగా తన పేరు ప్రతీసారీ చెప్పితీరేలా చూడండి..."

"అలాగేనమ్మా" అంటూ వెళ్ళిపోయాడు వాడు.

"అప్పటినుంచి లారీ వెనక్కి తీసుకున్నప్పుడల్లా రైట్ అనేవాడు తన పేరు చెప్పకపోతే ఏ లారీ డ్రైవరూ వెనక్కు నడిపించడు.

మరోసారి సతీషు ప్రక్క మీద అటు దొర్లేడు.

వాడి ముఖంలో అలసట తాలూకు ఛాయలుచాలా కనిపిస్తున్నాయి.

అతను లేచి డ్రైవింగ్ కేబిన్‌వద్దకు వచ్చేడు.

పాలు తోడు పెడుతూన్న శిరీష "రేపటి నుంచి తిరిగి మీకు మొదలు అవుతుంది" అంది.

దాని అర్థం తమ ఇద్దరికీ తెలుసు.

అవును రేపటి నుంచీ తమ ఇద్దరికో క్షణం తీరిక ఉండదు.

అనుక్షణం కాపాడుకోవాలి మూడు నెలలు సతీష్‌ని.

మూడు నెలలు చాలా దీర్ఘకాలం. ఈ తొమ్మిది నెలలు తాము ఇద్దరూ బిజీగా ఉన్నా చాలా హాయిగా ఉన్నారు.

కాని తిరిగి మొదలు కాబోతూంది.

మూడు నెలలు అంటే తొంభై రోజులు. వీడిని పట్టడం ఎలా?

ఆఫీసులో ఉన్నప్పుడూ శిరీషే. ఆఫీసు నించిరాగానే తాము ఇద్దరూ.

"మీరు మళ్ళీ ఒకసారి డాక్టర్ని కలిస్తే బాగుంటుందేమో అంది శిరీష.

"ఎందుకేంటి?"

"నవ్వుతూ మీ బీ.పీ. పెరగకుండా ఏమైనా మందులు రాసి ఇస్తారు.

అవును. తను తప్పకుండా డాక్టర్ని కలవాలి.

గత సంవత్సరం జ్ఞాపకం వచ్చింది.

ఒక రోజు ప్రొద్దున్న కొద్దిగా వొళ్ళు కాలుతూంటే — తను డాక్టరు దగ్గరికి వెళ్ళేడు. డాక్టరు తన్ను పరీక్ష చేసి "ఇంపాజిబుల్!" అని అన్నాడు.

"ఏమిటిసార్" అన్నాడతను.

"మీకు బి.పీ. మొదలు అవుతూంది. కాని మీ వయస్సు ప్రకారం ఇప్పుడే మొదలు కాకూడదు" అని "మీకు స్ట్రెయిన్ ఏమయినా ఉందా?" అని అడిగేడు.

"అంటే" అన్నాడు.

"ఆఫీసులో పని ఎక్కువా?"

"లేదు."

'మీ ఆఫీసర్‌తో ఏం అయినా మనస్పర్థలా?"

## నో ముసలితనం



వయసుమీద పడుతున్నకొద్దీ ముఖసౌందర్యాన్ని కాపాడుకోవాలనే తహతహ ఎవరికైనా కలగడం సహజం! అలా సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి సోపానాలే బ్యూటీపార్లర్లు! అయితే బ్యూటీ పార్లర్లలో అడుగిడడం అందరికీ సాధ్యపడే పనికాదు! ధనవంతులుమాత్రమే వాటి జోలికి పోగలరు! బ్యూటీపార్ల ర్లకు పోకుండా ముఖసౌందర్యాన్ని కాపాడుకోవాలని ఆరాటపడుతున్నవారికో శుభవార్త! హంగరీకి చెందిన ఒక కాస్మెటిక్ కంపెనీ ముఖంమీద పడే ముడతల్ని మటుమాయం చెయ్యడానికి ఒక 'క్రీము'ను రూపొందించింది. మీదపడుతున్న వయసు ముఖంలో కనపడనివ్వకుండా చెయ్యడమే ఈ 'క్రీమ్' ప్రధానోద్దేశం. తేనెతుట్టలోని 'మైనం' కంటె సహజంగా లభించే పదార్థాల్నే దీని తయారీలో వాడుతున్నామని ఆ కంపెనీ అంటోంది.

జూపిటర్

తలూపేడు "లేవు" అన్నట్టు.

"ఇంట్లో భార్యతో దెబ్బలాట."

"అంతటైం లేదు."

"పోనీ మనస్పర్థలా?"

"వాటికి కూడా తీరిక సమయం ఉంటూలేదు."

"ఇంటిపని చాలా ఉంటుందా?"

"ఉండదు."

"ఆర్థికంగా ఇబ్బందా?"

"లేదు."

"సంతోషంగా ఉన్నారా?"

"చాలా?"

"అయితే ఎందుకు మీకు ఈ బీ.పీ వచ్చింది?

"అదే నాకు.." మాటలు సగంలో ఆగిపోయాయి.

అర్థం అయిపోయింది తనకు.

"నాకు తెలిసింది సార్! కారణం" అన్నాడు.

"ఏమిటి?"

"నా కొడుకు సార్. చాలా అల్లరి పెడ్తాడు. వాడి అల్లర్ని ఒక కంట కనిపెట్టి ఉండాలంటే అలసిపోతున్నాను సార్.

"అంత అల్లరా."

అవును సార్.

"మరి మీ భార్యకు ఏం బాధ లేదా?"

"నాకూ బాధలేదుసార్. నేను చిన్నప్పటినించీ చాలా సున్నితంగా పెరిగేను. మా వాడితో సమానంగా పరిగెత్తేటప్పటికి అలసిపోతున్నాను సార్."

"అదేనోయ్ నేనూ అనేది. మీకు ఈ ఎర్లీ బీపీ తగ్గాలంటే మీవాడి అల్లరి తగ్గాలి."

"దానికి ఏంచేయాలి"

ఏం చేస్తాం. ఒకసారి చైల్డ్ సైకియాట్రిస్ట్‌కి చూపించు.

అంటే మీరు అనేది ఈ అల్లరి ఒక జబ్బా?

అది అతను నిర్ణయించాలి.

"కాని సార్! వీడి అల్లరి బాగుంటుంది దండీ, వాడి అల్లరి అంటే నాకు ఇష్టం. పోతే ఆ చిన్నతనం ఉంది చూశారూ అందులో మాధుర్యం అంటూ ఉండదు"

తన్ను తీక్షణంగా చూసేడు డాక్టరు.

"అయితే నీ బీపీ పోదు.

"సార్! సార్! వాది మొదటి దశలోనే ఉంది కదా. మందులతో తగ్గదు అంటారా?"

కారణం తెలీని బీపీలకే మందులు. కాని కారణం తెలిసిన బీపీలకు ఆ కారణాన్ని తొలగించాలి.

అయితే చెప్పండి.

"డాక్టర్ నాథ్ అంటూ ఉన్నారు. చైల్డ్ సైకియాట్రిస్ట్. అతని సలహా పొందండి", అంటూ డాక్టర్ ఉత్తరం రాసి ఇచ్చేడు.

తను సతీష్‌ని తీసుకుని డాక్టర్ దగ్గరకు వెళ్లేరు.

డాక్టర్ నాథ్ పిల్లల మనస్తత్వ శాస్త్రంలో చాలా పేరుమోసిన డాక్టర్.

అతను తన్ను ప్రాబ్లమ్ చెప్పమంటూ సతీష్‌తో ఆడుకుంటూనే ఉన్నాడు. గంటసేపు తను చెప్పింది విన్నాడో లేకపోతే వాడి ఆటలలో తన్ను మరచిపోయేడో

తెలియదుగానీ సరిగ్గా గంట తర్వాత అలారం మ్రోగగానే సతీష్‌ని తనకి అందిస్తూ — హి ఈజ్ ఎ వండర్‌ఫుల్ చైల్డ్. ఈ యాక్టివిటీ మహాచైతన్యానికి మచ్చుతునక. దీన్ని ఎంజాయ్ చేయడం నేర్చుకోండి. అప్పుడు ఇది అల్లరి అనిపించదు. చిన్న పిల్లలు అందులోకి ఇలాంటి పిల్లలు చూసేరూ దీన్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు అసలు చేయవేకూడదు. వాళ్ళు ఈ చైతన్యాన్ని కొంచెం అయినా తగ్గకుండా మనకు వాతవైతే మళ్లించేందుకు ప్రయత్నించాలి. అంతేగాని వాడ్ని కసరడం, కొట్టడం లాంటి పిచ్చి పనులు చేయకుంటే ఈ యాక్టివిటీనిగాని అదుపులోకి తెస్తే — వాళ్ల మర మనుషులులా తయారవుతారు. అర్థం అయిందా అని ఇక వెళ్లొచ్చు అంటూ బెల్ కొట్టేడు.

తను తిరిగి వెళ్లి ఈ సంగతులు అన్నీ డాక్టర్‌కు చెప్పేడు.

అతను తల ఊపి ఏవో మందులు రాసి ఇచ్చి ఒళ్లు తూలినపుడే వేసుకోండేం అని నెలనెలా చెకప్‌కి రండి అన్నాడు.


ఇప్పుడు తిరిగి డాక్టర్ దగ్గరికి వెళ్లాలి. తను రేపో లేకపోతే ఎల్లుండో?

తన ముఖంలో కలిగే భావాలను చదువుతూన్నట్టు శిరీష ఏంటండీ చాలా డీలాగా ఉన్నారు అంది.

"డీలాగా కాదు. వీడ్ని తొమ్మిది నెలలు — ఎలా కట్టిపడవేసేమా?" అని ఆశ్చర్యపోతున్నాను.

"మీరు ఆశ్చర్యపోతున్నారు కాని నేను మాత్రం బాధపడిపోయేనంటే నమ్మండి. హాయిగా ఇంకా ఆడుకునే ఆ వయసులో వీడికి స్కూల్ ఏంటండీ. అన్ని పుస్తకాలు ఏమిటి. ఆ చదువు ఏమిటి? నాకు చాలా బాధ అనిపించిందండీ"

ఆమె గతాన్ని తలచుకుంటూంటే



గొంతు బొంగురుపోయింది.

కన్నీళ్లతో "నేను నా కొడుకుని చూసి తొమ్మిది నెలలు అయిందండీ. ఆ చిలిపితనం ఎంతగా మిస్‌చేసేనో మీకు తెలియదు. వీడ్ని బలవంతాన కూర్చోపెట్టినప్పుడల్లా — ఈ చదువూ, ఈ సిస్టమ్ వద్దు అని అనిపించేదండీ. వాడ్ని వాడి ఖర్మాన వదిలేయాలి అన్న భావం చాలా బలంగా వచ్చేది, కాని చాలా బలవంతం మీద తప్పుకునేదాన్నండీ ఆ భావాన్ని.

తనకు చాలా బాగా తెలుసు. శిరీష ఎంతగానో కదలిపోయింది. తనతో ఎన్నోసార్లు వీడ్ని ఎందుకండీ ఇంతకష్టపెట్టి కూర్చోపెట్టడం, వాడి ఖర్మాన వాడ్ని ఒదిలేద్దాం అని.

కాని తనే గట్టి పట్టుబట్టేడు. తన కొడుకు సతీష్. వాడికి కావలసిన పునాది తనే. ఇప్పటినుంచి ఇవ్వకపోతే భవిష్యత్తులో ఈ కాంపిటీషన్‌లో వీడు ఏం నిలబడగలడు.

తనకు ఇష్టం ఉన్నా లేకపోయినా తప్పనిసరిగా వీడ్ని కూర్చోబెట్టాల్సిందే.

తొమ్మిది నెలలు పెద్ద రక్షణ ఇచ్చేడు. గట్టి రక్షణ ఇచ్చేరు.

రోజూ తొమ్మిది నుంచి మూడు దాకా స్కూల్. అటు తర్వాత ఇంటికి రాగానే బట్టలు విప్పి టిఫిన్ పెట్టి ట్యూషన్‌కి పంపించడం. ఏడు గంటలకు ఇంటికి వ వచ్చేవాడు. అటు తర్వాత హోంవర్క్. తొమ్మిది గంటలకు అలసిపోయి నిదురపోయేవాడు.

తిరిగి ప్రొద్దున్న లేవగానే రుద్దడం.

వాడికి ఇష్టం లేకపోయినా కూర్చోబెట్టాలి.

తన కొడుకు క్లాస్‌లో ఫస్ట్ రావాలి. అందరికీ తను గర్వంగా చెప్పుకోవాలి.

వాళ్ల టీచర్ తన్ను మీ పిల్లవాడి మీద మీరు చాలా శ్రద్ధ చూపిస్తారే అని మెచ్చుకోవాలి. ప్రిన్సిపాల్ తన భుజం తట్టాలి.

తన కొడుక్కి మెరిట్ సర్టిఫికేట్ రావాలి. దాని పునాది ఇప్పటినుంచే పడాలి. ఇదే తన్ను తొమ్మిది నెలలు తనచేత సతీష్‌ని సీటుకు అతుక్కుపోయేలా చేయించింది.

నిన్నటితో వాడి పరీక్షలు అయిపోయేయి.

పరీక్ష రేపు ఆఖరి రోజు అనగా —

"నాన్నా! రేపటినుంచి సెలవలా?" అన్నాడు సతీష్.

"అవును" అన్నాడు తను.

"నేను చదవను నాన్నా"

"మూడు నెలలు చదవకు"

"నేను ఆడుకుంటాను."

"ఒ.కే"

"నువ్వు నన్ను చదవమనొద్దు ప్రామిస్"

ఆ చిన్నారి చేతిలో చేయివేసేడు.

వాడి ఆఖరి పరీక్ష ఈ రోజు.

పరీక్ష అవగానే సంతోషంతో సంచీ విసిరివేసేడు అట— తను రాగానే శిరీష చెప్పింది.

ఇక రేపటినుంచి తన ఆట మొదలు అవుతుంది.

ఆట...

ఆట...

గతంలో ఒక రోజు.

ఆఫీసు నుంచి తను రాగానే శిరీష మీరు ఈ వెధవని చూస్తూండండి. నేను స్నానం చేసి వస్తాను'' అంది.

''పరే వెళ్లు'' అన్నాడతను.

సతీష్ దగ్గరకు వచ్చి రోజూలాగే జేబు తడిమేడు. తను రోజూ ఆఫీసునుంచి వచ్చేముందు వాడికి తిండికి ఏమైనా తేవాలి. లేకపోతే వాడు ఊరుకోడు.

తన జేబులోని చాక్లెట్లు తీసి వాడికిచ్చేడు.

వాడు వాటిని తీసుకుని నోట్లో వేసుకుని ''నాన్నా! ఆడుకుందాంరా'' అన్నాడు.

''ఏం ఆటరా?'' అన్నాడు తను.

దాగుడుమూత ఆట.

మనకున్నవే మూడు గదులు. ఇందులో దాగుడుమూత ఆట రాదురా'' అన్నాడు తను.

వాడు ఒక్క నిముషం తను అన్నది అర్థం చేసుకునే ప్రయత్నం చేసేడు. అటు తర్వాత వాడు ''నాన్నా! నేను దాక్కుంటాను, నువ్వు నన్ను పట్టుకుంటావా? ఏడి బుర్రలోకి రావాలి అది అయ్యేదాకా ఊరుకోడు. ఆ సంగతి తనకు తెలుసు.

''సరేరా'' అన్నాడు తను.

తను కళ్లు మూసుకున్నాడు ఒకటీ రెండూ... పదీ... అని తను కళ్లు తెరిచేడు.

ఇల్లంతా గాలిస్తున్నాడు. ఒకటి.. రెండు... మూడు... పది నిముషాలు అయింది.

ఇంతలో శిరీష బాత్‌రూంలోంచి వచ్చి ఏంటండీ వెతుకుతున్నారు అంది.

నేనూ సతీష్ దాగుడుమూతు ఆట ఆడుకుంటున్నాం. వాడు దాక్కున్నాడు.

నేను వెతికినా కనిపించడం లేదు.

శిరీషకు ఇది అలవాటే లోపలికి పోబోయింది.

తను సీరియస్‌గా ఆమె చెయ్యి పట్టుకుని ఆపి ''నిజం సిరీ వాడు పది నిముషాలు నుంచి కనబడటం లేదు. నాకు భయంగా ఉంది.

''మనది వంద గదులు ఉన్న భవనం కదా, కనీసం ఇంకో పది నిముషాలు అయినా అవుతుంది అంతా వెతకాలంటే'' అంది హాస్యంగా.

తను కరుకుగా అన్నాడు. ఇది హాస్యానికి టైం కాదు. నేను సీరియస్‌గా అంటున్నాను. వాడు కనబడడం లేదు. నాకు భయంగా



## మరుపు

''ఆవిడెందుకూ ఏడుస్తోంది?''

''వాళ్ళాయనకు మతి మరుపుట. బాగా.''

''అంత మాత్రానికే ఇంతగా ఏడ్వాలా?''

''అందుక్కాదు. రాత్రి వాళ్ళాయన పూపిరి పీల్చడం మర్చిపోయాడుట. అందుకు''

జె. రాధాకృష్ణ (పొన్నూరు)

ఉందని''.

తన కంఠంలోని తీవ్రత కనిపెట్టింది. చిన్న ఇల్లు. ఒక్క నిముషంలో వెదికి వాడు కనబడకపోవడంతో "సతీషూ" అని పిలిచింది.

జవాబు లేదు.

బయటకు వెళ్లేడేమో.

"ఇంపాజిబుల్. వాడు లోపలికి పరిగెత్తడం నేను కళ్లారా చూసేను.

లోపలికి తిరిగి వెళ్లేరు. మంచాల క్రిందా, బీర్వాలలో చూసేరు.

లేదు.

ఇద్దరికీ భయం వేసింది.

"సతీషూ" అన్నాడు తను.

ఎక్కడా అలికిడి లేదు.

తనూ శిరీషా నర్వస్ అయిపోతున్నారు.

తిరిగి ఇంకోసారి చూసింది ఇల్లంతా.

లాభం లేకపోయింది.

"కనబడలేదండీ" అంటూ ఏడ్పుమొగం పెట్టి ఇక నిలబడలేక మొహం తిరగగా, అలాగే కూర్చొబడి క్రిందకు వాలిపోయింది.

"శిరీష పెయింట్ అయిందని ముఖం మీద నీళ్లు చల్లాలి" అనుకుంటూ ఫ్రిజ్ తలుపు తీశాడు.

అందులో ఒక అరంతా ఆక్రమించి ఒదిగి బిగుసుకుపోయిన వాడిలా సతీష్.

తను తలుపు తెరవగానే షాక్ అనిపించింది తనకు. "ఒరేయ్! సతీషూ అంటూ గావుకేక వేసి "శిరీషా సతీష్ ఇక్కడ ఉన్నాడు త్వరగారా" అన్నాడు.

కొడుకు పేరు వినగానే లేచిపోయింది తల్లి.

ఆమె మైకం అంతా వదలిపోయింది.

పరిగెత్తుకుంటూ వచ్చింది.

ఇద్దరూ కష్టపడి వాడ్ని తీసేరు.

డాక్టర్ని వెంటనే ఫోన్‌చేసి పిలిపించేరు.

అరగంట తర్వాత వాడికి తెలివివచ్చింది.

అప్పటివరకూ తమకు టెన్షన్... టెన్షన్...

కళ్లు విప్పగానే శిరీష వాడ్ని "సతీషూ! అంటూ కౌగలించుకుంది.

వాడు తల్లి భుజాలను రాస్తూ "అమ్మా! నాన్న ఓడిపోయేరు. నన్ను కనుక్కో లేకపోయేరు. నేను గెలిచేను అమ్మా! అన్నాడు కళ్లలో మెరుపుతో.

అలా అన్నప్పుడు వాడి ముఖంలో అదో థ్రిల్.

తనకు కూడా ఒంటి నిండా ఏదో పాకింది. అది ఏంటో ఇప్పుడు చెప్పలేను.

"ఏమండీ! వచ్చినప్పటినుంచి అదోమాదిరిగా ఉన్నారు. రేపటి గురించిగాని బెంగపెట్టుకున్నారా"

"లేదు" అన్నాడు ఈ లోకంలోకి వచ్చి.

"అలా అంటున్నారు గానీ మీ వాలకాన్ని చూస్తూనే ఉన్నాను. మీకు నిజంగా బెంగపట్టుకుంది.

తను మాట్లాడలేదు.

"పోనీ మీకు ఈ మూడు నెలలు అంత ఇబ్బంది అయితే నేను సతీష్ని తీసుకుని అమ్మవాళ్ల ఇంటికి వెళ్లిపోనా?"

చేతితో ఆమె నోటిని మూసివేశాడు.

"ఇప్పుడు అయితే అలాంటి మాట

అన్నావు కాని ఇంకెప్పుడూ అలా అనకేం. తొమ్మిది నెలల తర్వాత రాబోయే ఆ రేపు గురించి సతీషు ఎంతగా ఎదురుచూస్తున్నాడో, నేను అంతకంటే ఎక్కువగా ఎదురు చూస్తున్నాను. ఎంతో ఈ తొమ్మిది నెలలో నేను చాలా మిస్ అయేను శిరీషా. ఒక్కసారి ఆ ఆనందానికి అలవాటు పడిం తర్వాత ఇదివొద్దు అని అనిపించింది''

''నాకూ అలానే అనిపించిందండీ. అని అయితే మీకు బీపీ...''

''అది చాలా తీపి. బీపీ నేను ఎంజాయ్ చేసే బీపి అది నాకు కావాలి. అది...'' చాలా ఉద్వేగంతో ఊగిపోతూ అన్నాడు.

మీలాగే నాకు కూడా వాడి చిన్నతనానికి ప్రతీకగా శాశ్వతంగా నిలిచిపోయే గుర్తు ఉండిపోయి ఉంటే బాగుండేది.''

తన చేతులతో ఆమె పెదాలను మూసివేశాడు. అలాంటి మాటలు అనవొద్దు అని.

''ఇక రండి పడుకుందాం. రేపటినుంచి మొదలు అవుతుంది'' అంది శిరీష. రేపు బదులు ఇప్పుడే మొదలు అవుతే బాగుండేదేమొ... అంటూ సతీష్ బుగ్గల్ని ముద్దుపెట్టుకుంటూ ఇద్దరూ చెరోవైపు చేతులువేసి నిదురలోకి జారిపోయేరు.

సుప్రభాతం.

ఎర్రటి అరుణారిమ వర్ణంతో వేకువని అభిషిక్తం చేస్తున్న వేళ కర్మసాక్షి చీకటి తెరలను పారత్రోలేందుకు — తన ఏడు గుర్రాలను — ఆయత్తం చేసిన సమయంలో శిరీష నిదుర లేచింది.

లేచి అలసట తీరని — ఆ పసిదాన్ని చుంబించింది.

స్వచ్ఛమైన పాల కడలిలాంటి ముఖంలో — రెప్పలు — రెపరెపలాడేయి.

''గుడ్ మార్నింగ్ మమ్మీ!'' అంటూ రెండు సుతారమైన చేతులు మెడని పెనవేసుకుని

''అమ్మా! నేను ఈ రోజు నుంచి'



## ఆత్మహత్యల దేశం

ఈ మధ్యకాలంలో అభివృద్ధి చెందిన దేశాలలో ఎందరో ప్రజలు ఆత్మహత్యలపట్ల మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. బ్రిటన్‌లో ప్రతి సంవత్సరం ఆత్మహత్యలు చేసుకొనేవారి సంఖ్య మూడువేలను దాటిందట! ముఖ్యంగా 30 40 సంవత్సరాల మధ్య వయసుగల పురుషులే ఆత్మహత్య చేసుకొంటున్నట్లు కూడా తెలుస్తోంది.

సౌత్ యాంప్టన్ విశ్వవిద్యాలయ సోషియాలజీ ప్రొఫెసర్ ప్రిట్‌బార్డ్ చెప్తున్నదాన్నిబట్టి... దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యకూ, ఆత్మహత్యల పెరుగుదలకూ అవినాభావ సంబంధం ఉంది! మరి ఆత్మహత్యల రేటు తగ్గించటానికి బ్రిటన్ ప్రభుత్వం ఎలాటి చర్యలు తీసుకొంటుందో... వేచి చూద్దాం!

జూపిటర్

ఆడుకోవచ్చా!'' అన్నాడు.

"ఊ" అంది మాత్ర హృదయం.

"నాన్న చదవమంటారేమో"

"నేను అననురా ..." ప్రక్కనుంచి మాటలు.

మీరు కూడా నిదుర లేచేరా.

"ఆ" అని "ఈ రోజు నా కొడుకుతో ఆడుకోవాలిగా"

"మరి ఆఫీసో?"

"వారం రోజులు సెలవు పెట్టేసేను.

"ఎందుకు?"

తెలియకే అడుగుతున్నావేంటి? అని "చెప్పరా సతీషూ ఈ రోజు ఏంచేద్దాం?"

కొడుకు ఒక్క క్షణం ఆలోచించేడు.

"దాగుడుమూతలు ఆడుదాం" అన్నాడు.

"వొద్దురా" అన్నాడు తను భయపడి.

"అయితే... అయితే... అయితే..." తడుముకుంటున్నాడు సతీష్.

బుర్ర గోక్కున్నాడు ఆలోచన రాక.

ఇటూ అటూ పార్లేదు.

"ఏంటిరా?" అన్నాడు తను కొంచెం దరహాసంగా.

"అదే ఆలోచిస్తున్నాను నాన్నా"

తను శిరీష ముఖంలోకి చూసేడు కొంచెం విస్మయంగా.

స్కూల్లో చేరక మునుపు – నాన్నా – నాన్నా అంటూ ఇదీ అదీ ఆడదాం అంటూ ఒక్క క్షణం ఆలోచనా రహితంగా స్పాంటేనియస్‌గా చెప్పే సతీష్ ఈ రోజు – ఆలోచిస్తున్నాడు.

తనకు అంత బాగా అనిపించలేదు.

హృదయవీణ – తొమ్మిది నెల్ల తర్వాత మొదటి స్వరాన్ని పలకలేకపోతుంది.

"నువ్వు... నువ్వు..." పూర్తిచేయలేక పోయాడు తను...

లేచి మీరిద్దరూ పళ్ళు తోముకోండి. నేను కాఫీ కలుపుతాను" అంది శిరీష

తను లేచేడు.

తను పిలవలేదు.

అయినా లేచేడు వెంటనే సతీష్.

ఇదివరకు – పోరు పెట్టాల్సి వచ్చేది.

కసరాల్సి వచ్చేది.

కాని

ఈ రోజు

మచ్చిక అయిన చిన్నతనంలా

తన అడుగుజాడలలో

సతీష్.

పేస్టు తన బ్రష్‌మీద పెట్టుకుని – వాడి బ్రష్ మీద పెట్టి – వెనక్కి తిరగబోయేడు. ఒక లేత హస్తం ముందుకు వచ్చింది.

తను బ్రష్ మీద పేస్టు పెట్టగానే వాడు అందుకోవడం ఎందుకో సహించలేకపోయేడు.

రొటీన్–

బోరింగ్ రొటీన్ అనిపించింది.

గుండెలోని భావాలు పెదాల మీదకు రాలేదు.

కాని హృదయంలో కూడా ఉండలేకపోతున్నాయి.

బుద్ధిమంతుడిలా వాడు పళ్ళు

తోముకున్నాడు.

తను డైనింగ్ టేబిలు ముందు కూర్చున్న రెండు నిముషాలకు — వాడూ వచ్చి కూర్చున్నాడు.


తనతోపాటు వాడూ త్రాగేదు బూస్టుని.


కప్పు క్రింద పెడుతూంటే ఆలోచించేవురా అన్నాదు.

అన్నాదు తను.

"సరే అయితే మొదలు పెడ్దామా ఆటని.

"తలూపి" ఉండు అంటూ లోపలి గదిలోకి వెళ్ళి బలపం పలక స్కేలుతో వచ్చి బలపాన్ని స్కేలుమా టేబిలుమీద



ఉంచేదు.

వాడ్నీ తనూ — శిరీషా చూస్తున్నారు.

"నాన్నా! నువ్వు స్టూడెంట్‌వి. నేను టీచర్నీ. నేను అ ఆ లు చెబుతాను నువ్వురాయి. తప్పు రాస్తే — మా టీచరులా నిన్ను కొడ్తాను"

"ఇదేం ఆటరా?" అన్నాడు తను బాధతో.

"ఇది టీచర్ ఆట నాన్నా" అంటూ రాయి అన్నాడు.

స్కూలు — చదువు — ఇవన్నీ ఎప్పుడు అయిపోతాయి. నెలవల్లో నన్ను చదవ నువొద్దు అన్న సతీషేనా వీడు. వొద్దు అన్నదే చేస్తున్నాడు.

నా కొదుకుకి ఏం అయిపోయింది తొమ్మిది నెలలలో.

సప్త స్వరాలలో మరో స్వరం తొట్రుటు పడింది.

ఇప్పుడు వాని మాటల్లో — మునుపటి ఉరుకులేదు. మునుపటి చైతన్యం లేదు. అలవాటు పడిన రిపిటీషన్ ఉంది వాడి చేతలో.

తను రాస్తున్నాడు.

కావాలని తప్పు రాస్తున్నాడు.

దెబ్బ పడుతుందేమోనని ఎదురు చూసేదు కాని ఎప్పటికీ దెబ్బ పడదు.

"ఇది సరిగ్గా ఉందా?" అన్నాడు తనే.

లేదు అని "నువ్వు కావాలనే తప్పు రాస్తున్నావు. నీతో ఆడను" అంటూ స్కేలు ఒక మూలకి ఎగరేసి కుర్చీలోకెళ్లి కూర్చున్నాడు.

తనకి నిజంగా గుండె కదిలింది.

లేచి దగ్గరగా వచ్చి సతీషూ అన్నాడు.

"ఏంటి నాన్నా! అన్నాడు వాడు.

"ఏం చేద్దాంరా ఇవాళ".

"నీ ఇష్టం నాన్నా" అన్నాడు సతీషు.

అయితే... అయితే...

తనకూ ఏమీ తోచలేదు.

"నేను స్నానం చేస్తాను" అంటూ తను బాత్‌రూంలోకి పోబోతూ శిరీషతో "సిరీ! ఈ రోజు నాకు బ్రేక్‌ఫాస్ట్ చేయకు. ఆకలిగా లేదు" అని "నా ఫాంటూ షర్టూ తీయ్! ఆఫీసుకు వెళ్లిపోతాను"

"కాని మీరు ఆఫీసు సెలవు పెట్టేరుకదండీ అంది శిరీష.

"దాన్ని కాన్సిలు చేసుకున్నాను" అన్నాడు బాధగా సతీష్‌ని చూస్తూ.

గంటలో స్నానం ముగించి — డ్రస్ చేసుకుని ఆఫీసుకు బయలుదేరబోతూ

ఒరేయ్ "నేను వచ్చేదాకా అమ్మని అల్లరి పెట్టకు"

"పెట్టను నాన్నా"

"ఏం చేస్తావురా సాయంత్రందాకా."

వాడు మాట్లాడలేదు. లోపలికి వెళ్లి ఒక పాత నోట్ పుస్తకం తెచ్చేదు. ఇందులో ఎ.బి.సి.డీలు రాస్తాను నాన్నా. అప్పుడు కేజీ కోర్సు అమ్మని నేర్పించమంటాను"

వెనక్కి చూడలేదు తను. కనీసం వెళుతున్నానని చెప్పలేదు. ఈ ఇల్లు పరాయి ఇల్లులా అనిపించింది. ఇక్కడ తను కోరే తన సతీషు లేదు...

లేదా! లేకపోతే లేకుండా చేసారా. శిక్షణ అనే ఈ చట్రంలో బిగించి నాలుగు ఏళ్ల కూడా లేని పసివాళ్లకు — ప్రొద్దున్నవించి

రాత్రిదాకా బ్రెయిన్ వాష్‌చేయిస్తే పోగొట్టు కుంది ఏమిటో? అది తనకు తెలుసు. శిరీషకు తెలుసు. కాని ఆ అమాయకుడికి ఎప్పటికీ తెలియదు. భారంగా అడుగులు పడుతున్నాయి.

గుండెనిండా బరువయిన ఆలోచనలు.

జీవితాలు మూసగా తయారయ్యాయి.

వీటిలో హృదయ తంత్రులు మూగపోయ్యాయి.

మధురమైన నాదాలను పలికించడం మానుతున్నాయి—

కాదు మానిపింపజేశారు.

శిక్షణ — చదువు — అన్న పేరుతో వెన్నలాంటి ఆ మేధమీద ఇనప మేకులతో లిఖించేరు.

స్పందన — చైతన్యం — మేల్కొంటూంటే జోకొట్టేరు. ఇష్టం ఉన్నవాటిని లాక్కొని అయిష్టాన్ని నొసటి తిలకంగా అద్దేరు.

ఇందులో పోగొట్టుకుంది

ఒక మహా చైతన్యాన్ని—

ఒక మహోజ్ఞమూర్తిని—

తనలాగ ఎందరు తల్లిదండ్రులు గుండెలు అరిసేలా రోదిస్తున్నారో.

సంఘం కోరే పాషాణాలను అందిస్తున్నారో.

ఈ వ్యవస్థ ఎందుకు ఇలా అయింది?

ఎందుకు ఇలా చేయిస్తుంది.

ఈ సిస్టమ్‌లో నాటీస్ — చిన్నతనం నుంచి ఎందుకు నలచబడుతుంది.

తన చిన్నతనం — తన చైతన్యం — ఎక్కడ ఉంది.

జ్ఞాపకం ఉన్న పరిధిలోకి రాలేదు.

అసలు తనకి చిన్నతనమే ఉన్నట్టు అనిపించలేదు.

సతీష్‌లో దాన్ని చూద్దాం అనుకున్నాడు. కానీ వాడూ...

"మాష్టారూ - ప్రక్కకు జరగండి.. లోడ్ లారీ రివర్స్‌కు వస్తోంది.

అవును. శిక్షణలో రివర్సు చాలా చోటు చేసుకుంది... అనుకుంటూ నడచి పోతున్నాడు అతను.

❋



### శిక్ష

బ్రహ్మానందం కస్సుమంటూ అడిగాడు

"ఏంటయ్యా? ఏమిటిది? అన్నెం పున్నెం ఎరగని మా అమ్మాయిని ప్రేమంటూ, అదంటూ ఇదంటూ మాయకబుర్లు చెప్పి తీసుకుపోయి పెళ్ళి చేసుకుంటావా? ఏం చేసినా పాపం వుందా? శిక్షనుంచి ఎలా తప్పించుకుంటాడో నేనూ చూస్తా"

"వూరుకోండి బావగారూ. ఆవేశపడకండి. మీ అమ్మాయిని పెళ్లి చేసుకోవడం కంటే వాడికింక పెద్ద శిక్ష ఏముందని చెప్పండి" కళ్ళు తుడుచుకుంటూ చెప్పాడు.

నాగాపురం నాగేశ్వరరావు (గద్వాల్)